01ATP29_01ATP29.qxd 29-07-2023 PM 10:49 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 30 జూలై 2023 పేజీలు : 04

చంద్రబాబు..దయచేసి మా జిల్లాకు రావొద్దు..!

- మీరొస్తే క్షామం తప్ప..క్షేమం ఉండదు - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో

చంద్రబాబు దయచేసి మా జిల్లాకు రావొద్దని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనంతపురం జిల్లాలో వర్షపాతం నమోదవుతూ భూగర్భజలాలు పెరగడంతో పాటు పంటల సాగు విస్తీర్ణం పెరిగిన తీరును గమనించాలని లోకేష్ పాదయాత్ర తరువాత వర్షాలు పడని వైనాన్ని కూడా గమనించాలన్నారు. అనంతపురం జిల్లాకు మీరు రావద్దండి బాబు, మీరు వస్తే క్షామం తప్ప క్షేమం వుండదన్నారు. ఆగస్టు 3న చంద్రబాబు అనంతపురం జిల్లాకు వస్తున్నారని జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సాగునీటి ప్రాజెక్టుల పనులు ముందుకు సాగడంలేదంటూ వాటిని పరిశీలించేందుకు చంద్రబాబు వస్తున్నట్లు చెబుతున్నారని, వ్యవసాయం దండగ అన్న వ్యక్తి హంద్రీనీవాను సాగునీటి ప్రాజెక్ట్ నుండి తాగునీటి ప్రాజెక్ట్‌గా మార్చిన వ్యక్తి ఈ రోజు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారన్నారు. నాలుగేళ్లు మా జిల్లాలో వర్షాలు బాగా కురిశాయని మీ కొడుకు వచ్చిన వెంటనే ఆగిపోయాయన్నారు. ఇప్పుడిప్పుడే మళ్లీ వర్షాలు పడుతున్నాయని ఈ సమయంలో నువ్వు వస్తున్నావు మీ పరిపాలనలో వున్న కరువును పిలుచుకరావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుల కోసం మీరు ఖర్చు చేశామని చెబుతున్న 60 వేల కోట్ల రూపాయలను నిజంగా అవసరమైన మేరకు పద్ధతి ప్రకారం ఖర్చు చేసి వుంటే రాయలసీమను సస్యశ్యామలం చేసి వుండవచ్చన్నారు. హంద్రీనీవా ఒకటో దశ, రెండవ దశ, వెలిగొండ ప్రాజెక్ట్, గాలేరు - నగరి పూర్తి చేసి వండవచ్చన్నారు. మీ చిత్తశుద్ధిలో లోపం వుంది కాబట్టే నీళ్లు పారిద్దామనే ప్రయత్నం చేయలేదని, నిధులు మాత్రమే పారించారన్నారు. పోలవరంను ఎటిఎంలా వాడుకున్నారంటూ ప్రధాని మోడి మొట్టికాయలు వేసింది మీకేనని, ఉత్పాదక రంగంలో పెట్టుబడులు పెట్టకపోవడం వల్ల రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాజెక్ట్‌లు ఏవిధంగా ముందుకు సాగుతాయి చంద్రబాబు గారూ మీ హయాంలో ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశామని చెబుతున్న 60 వేల కోట్లలో సగం ఖర్చు పెట్టింటే కూడా రాయలసీమ ఇరిగేషన్ హబ్ అయి వుండేదని, వ్యవసాయానికి పుట్టినిళ్లుగా వుండేదన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా హంద్రీనీవా పనులు పూర్తిచేసి నీళ్లు తీసుకొచ్చారన్నారు. అనంతపురం కరువు జిల్లా కాదని ఇది హార్టికల్చర్ హబ్‌గా మార్చవచ్చని నిరూపించారు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవా రెండవ దశ పనుల్లో నిధులు పారించారు తప్పా నీళ్లు పారించలేదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 60 వేల కోట్లు ఖర్చు చేసి 70 శాతం పనులు పూర్తి చేస్తే మీ హయాంలో అదే 60 వేల కోట్లు ఖర్చు చేసి కేవలం 15 శాతం పనులు పూర్తి చేశారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీ చిత్తశుద్ధి ఎక్కడికి పోయిందన్నారు. గండికోట ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు విడుదల చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో వున్న చిత్రావతి ప్రాజెక్ట్ భూసేకరణ విడుదల చేశారన్నారు. మీ హయాంలో జీడిపల్లి, పేరూరు ప్రాజెక్టులను తీసుకుంటే పేరూరు డ్యాంకు పైసా ఖరుచ్చలేకుండా నీళ్లు తీసుకరావచ్చని అనేకమార్లు చెప్పినా అవహేళన చేశారన్నారు. ఎన్నికల ముందు జీడిపల్లి, అప్పర్‌పెన్నార్, జీడిపల్లి బిటిపి, గుండ్రేవుల ప్రాజెక్ట్‌లను కేవలం డిపిఆర్‌లకే పరిమితం చేశారని భూసేకరణకు పైసా ఇవ్వలేదన్నారు. ఈ రోజు మెజార్టీ భూములకు డబ్బులు ఇచ్చామన్నారు. మీ మేధావి తనమంతా ఖజానాను ఖాళీ చేయడంలో, ప్రాజెక్టుల పేరుతో నిధులు లూఠీ చేయడంలో చూపించారన్నారు. వైసిపి తీసుకొచ్చిన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం, రైతులు, నిరుద్యోగులు, డ్వాక్రా మహిళలను మోసం చేయడం వల్లే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారన్నారు. ఏ మొహం పెట్టుకుని బిటిపి ప్రాజెక్ట్ పరిశీలిచేందుకు వస్తున్నారన్నారు. ఆ రోజు ఆ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణకు పైసా కూడా నిధులు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం వచ్చిన సమయంలో 240 కోట్ల రూపాయల భూసేకరణ నిధులు విడుదల చేశారన్నారు. జీడిపల్లి, పేరూరు డ్రిప్ ఇరిగేషన్ స్కీంలో దోపిడీ చేయాలనుకున్న నిధుల్లో మిగిలిన 200 కోట్లతో రెండు అదనపు రిజర్వాయర్లను మంజూరు చేసిందన్నారు. జిల్లాకు చెందిన తెలుగుదేశం నాయకులు మీకు చెబుతారో లేదో తెలీదు, ఇలాంటి పరిస్థితుల్లో మీరు జిల్లాకు వచ్చి ప్రాజెక్ట్‌లను పరిశీలించాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామన్నారు. మీరు వదిలివెళ్లిన ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఈ ప్రాంత రైతులను కాపాడుకుంటామని ఆయన తెలియచేశారు.

అందిన కాడికి ఉపాధిని ఊడ్చేస్తున్నారు

- ఇది ఉపాధి హామీ అధికారుల తీరు - రైతు అనుమతి లేకుండానే యాంత్రీకరణతో ఉపాధి పనులు

చతురస్రాకారంలో జెసిబి ద్వారా తన పోలంలో తవ్విన దృశ్యాలను చూపిస్తున్న రైతు

పాత్రికేయులతో మాట్లాడుతున్న రైతు వెంకటేష్

మడకశిర టౌన్,జూలై 29,ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలోనీ పనులు రైతులకు,అటు కూలీలకు ఉపయోగపడకపోయినా యాంత్రికరణతో పనులు చేయించి చెత్ర సిబ్బంది ఉపాధిని ఉడ్చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఉన్నత అధికారుల టార్గెట్‌ను పూర్తి చేయడం కోసం నాటకీయంగా తెరలెవుతున్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.అడుగు ముందుకు వేసి దీనికి తోడు ఒక అడుగు ముందుకెసి పలు గ్రామాల్లో రైతుల అనుమతి లేకుండానే వారి పోలాల్లో సంధ్య వేళల్లో యాంత్రికరణ సాయంతో పని ముగిస్తున్నారు.ఇటీవల వర్షాలు పడడంతో పోలం పనులకు వెళ్లిన రైతులు పోలంలో గుతలు పడ్డ దృశ్యాన్ని చూసి అవాక్కవుతున్న వైనం అగుపించినది. ప్రధానంగా హారేసముద్రం పంచాయతీ క్యాంపురం గ్రామానికి చెందిన గాయత్రమ్మ వెంకటేశు దంపతులకు చెందిన 3.55 ఎకరాల పోలం ఉంది.ఈ పోలంలో పనులు ప్రారంభించడానికి వెళ్లగా పోలం మొత్తం కచ్చితమైన కోలతలతో జెసిబిల సహాయంతో పనులను చక్కబెట్టారు. దీంతో రైతు పాత్రికేయులకు సమాచారం ఇచ్చి తన పోలం తన అనుమతి లేకుండా గుంతల మయంగా మార్చేశారని కన్నీళ్ళ పర్యంతంతో పేర్కొన్నారు.ఇదే పోలంకి చెందిన విద్యుత్ స్తంభాలను తీసుకెల్లినట్లు గుర్తించే రైతు ఉపాధి అధికారులను నిలదీయగా తామే తీసుకెళ్లమని తిరిగి పునరుద్దిస్తామని చెప్పారు.అయితే నేటి వరకు ఆ పని చేయలేదని పేర్కొన్నారు.ఈ విషయం పై క్షేత్రస్థాయి సిబ్బందిని సంప్రదిస్తే పోంతన లేని సమాధానం ఇవ్వడం కోసమేరుపు.ఈ తతంగాన్ని పరిశీలిస్తే దోరికితే దోంగలు,దోరక్కపోతే దోరలు అన్న రాతిలో ఉంది.ఆ రైతు పోలంలె ఎవరో మట్టి తోలగించారని పేర్కోంటున్నారు.ఒక వేల రైతులు ఎవరైన తోలగించి ఉంటే గుంత పెట్టి మట్టి తొలగించడం రివాజు,పద్ధతి ప్రకారం పోలంలో నెల కోన్నది,పరిస్థితిని తిలకిస్తే పద్ధతి ప్రకారం చతురస్రాకారం కొలతలతో నీటి కుంటలు ఏర్పాటు చేసి తమకు సంబంధం లేదని బుకాయిస్తుడండం విశేషం.ప్రభుత్వం పారదర్శక ంగా పనులు చేసట్టాలని మొత్తుకుంటున్న ఇక్కడ అధికారులు మాత్రం ఏ గ్రామ సంచాయతీలోను,ఏ పనులు చేస్తున్నారన్నది ఆ గ్రామ విసులకు గాని సంబంధిత రైతులకు గాని సమాచారం లేకుండా గుట్టుగా పనులు చేస్తు,గోప్యంగా దోచేస్తున్నరన్న ఆరోపణలు ఊతమిస్తున్నది.ఈ విషయంపై ఓ ప్రజా ప్రతినిధి ఆగలి మండలంలో గోంతు చించుకోని అర్చినప్పటికి ఇనుమంతైన దన్యాప్తు లేదు.జరిమానా లేదు.రికవరీలు లేవు ఇటువంటి తరుణంలో ఈ అధికారులు ఆడిందే ఆటా పాడిందే పాలగా ఉపాధిని ఉడ్చేస్తున్నారన్నా భావన సర్వత్ర వినిపిస్తుంది.

ఏపిడి వితరణ

ఈ విషయంను ఏపిడి జయసింహా దృష్టికి తీసుకెళ్లగా ఉపాధి హామీ పథకంలో ఆ పనులకు మంజూరు లేదని అవి మా పరిధిలో జరగలేదని సమాధానం ఇస్తూనే ఆ పంచాయతీలో పనిచేస్తున్న క్షత్రస్థాయి సిబ్బందికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఈయన పేర్కొన్నారు.

కుల,మత తేడా లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

-మండలంలో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం -కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

ఎమ్మెల్యేకు పూలమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ

నల్లచెరువు, జూలై 29, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామ సచివాలయం-2 పరిధిలోని నల్లచెరువు రైల్వేగేట్, కమ్మవారిపల్లి, యనములవారిపల్లి, పులిమివారిపల్లి, పట్రవాండ్లపల్లి గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా నల్లచెరువు మేజర్‌పంఛాయతీ సర్పంచ్ పంఛరత్నమ్మ ఎమ్మెల్యే సిద్దారెడ్డికి పూలమాలలతో స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు మంగళ హారతులతో అడుగడుగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలోని ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజా సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నేటితో నల్లచెరువు మండలంలో ముగిసిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండల వ్యాప్తంగా గల ప్రతి గ్రామాన్ని సందర్శించగలిగామన్నారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ యంత్రాంగం ప్రజల చెంతకు చేరే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించి సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వ పాలన చేరవేసే కార్యక్రమం,అర్హత కలిగిని లబ్దిదారులకు జల్లెడ పట్టే కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రతి నెల వాలంటీర్ క్రమం తప్పకుండా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపను సందర్శించే కార్యక్రమం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన అధికారులకు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్‌ఎంపిపి నారాయణస్వామి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, ఎంపిటిసి లక్ష్మీ, రామాంజి, వ్యవసాయ కమిటీ అధ్యక్షులు ముస్తఫా, కోఆప్షన్ సభ్యులు బట్టి హైదర్‌వలి, జేసిఎస్ రాజశేఖర్, మాజీసర్పంచ్ రవికుమార్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, టెంపుల్ కమిటీ సభ్యులు గోవిందర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, మాజీ టెంపుల్ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు నజీర్, రఫీ, అహ్మద్, నాసు నరసింహులు, వైసిపి నాయకులు శేఖర్‌రెడ్డి, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మొక్కు తీర్చుకొన్న మంత్రి ఉషాశ్రీచరణ్

- మండల వాప్తంగా ఘనంగా మొహరం వేడుకలు

మొక్కు తీర్చుకొంటున్న మంత్రి ఉషా శ్రీచరణ్

శెట్టూరు జూలై 29 ప్రభాతవార్త,

శెట్టూరు మండల వ్యాప్తంగా మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని పలు గ్రామాలలో మొహరంకి ముందు మూడు రోజులనుండి ముస్లీంలు పీర్ల స్వాములను భక్తి శ్రద్ధలతో కొలిచి ఉపవాసాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో చిన్న సరగెస్తు.పెద్ద సరగెస్తు నిర్వహించి కోరిన కోర్కెలు తీర్చే పీర్లస్వామికి పానకాలు తీర్థప్రసాదాలు సమర్పించి తమకున్న కోర్కెలను స్వామి వారికి విన్నవించుకొనారు.అక్కుంపల్లి గ్రామంలో మతపెద్దలు కార్యకర్తలతోకలిసి ఊరేగింపుగా వెళ్ళి పీర్లస్వామికి స్త్రీశిశు సంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్ తులాభారంతో తను మొక్కుకున్న మొక్కును కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే పీర్లస్వామికి మంత్రి మొక్కుతీర్చుకొని కళా ్యణదుర్గం ప్రజలకు సుఖ సంతోషాలతోపాటు మంచి పంటలు అరోగ్యం అందించాలని స్వామివారిని కోరుకున్నారు

ఒక్క అడుగు పని జరగలేదు... ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు....

- పేరూరు జలాశయంకు హంద్రీనీవా నీరందించే పనులు ఎంతవరకు వచ్చాయి ప్రకాష్ రెడ్డి

ఆగిపోయిన కాలవు పనుల వద్ద సెల్ఫీ ఛాలెంజ్‌తో నిలదీస్తున్న పరిటాల సునీత

- సెల్ఫీ ఛాలెంజ్‌తో నిలదీసిన పరిటాల సునీత

అనంతపురం, జూలై 29, ప్రభాతవార్త బ్యూరో:

ఒక్క అడుగు పనీ జరగలేదు.... ఒక్క రూపాయి ఖర్చు చేయలేదంటూ.... వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతూ మాజీ మంత్రి పరిటాల సునీత సెల్ఫీఛాలెంజ్ ద్వారా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని నిలదీశారు. ముఖ్యంగా రామగిరి మండలం దుబ్బార్లపల్లి సమీపంలోని జీడిపల్లి రిజర్వాయర్ నుండి పేరూరు జలాశయంకు హంద్రీనివా నీరందించే విషయంలో తెదేపా హాయంలో త్రవ్వి, ప్రస్తుత ఈ ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన కాలువ వద్ద ఆమె సెల్ఫీ చాలెంజ్ ద్వారా పలు ప్రశ్నలు సంధించారు. ఈ ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేదనడానికి ప్రత్యేక్ష ఉదాహరణ ఇదేనని, సుమారు 54 కిలో మీటర్ల మేర కాలువ పనులు చేపట్టాల్సి ఉండగా, టిడిపి హయాంలో 37 కిలో మీటర్లు పూర్తి చేశామన్నారు. ఇంకా 16.5 కిలో మీటర్ల మేర కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ లోగా ప్రభుత్వం మారిందన్నారు. ఈ కాలువ కోసం బెళుగుప్ప, కల్యాణదుర్గం, ఆత్మకూరు, కనగానపల్లి, కంబదూరు, రామగిరి మండలాల రైతుల నుండి వెయ్యి ఎకరాలకు పైగా భూమిని సేకరించామని, అందులో 95.16 ఎకరాలకు రూ.5.20 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. మిగిలిన 915.92 ఎకరాలు ఉందని, ఆ రోజు ధర ప్రకారం రూ.50.75 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్ళల్లో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, పనులు అసంపూర్తిగా మారి ముందుకు సాగలేదన్నారు. భూమి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం రాకపోగా, ఆ భూమి ఉంటే కనీసం పంటలు వేసుకొని లబ్ది పొందేవారన్నారు. భూముల విలువ పెరిగి పోవడంతో గత 5 సంవత్సరాల క్రితం ధర కాకుండా ఇప్పుడు మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇక్కడి ప్రాజెక్టుల డిజైన్ మార్చివేసి తనకు అనుకూలంగా పెట్టుకున్నారని విమర్శించారు. పుట్టకనుమ రిజర్వాయర్‌ను క్యాన్సిల్ చేసి కొత్తగా ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ దిజర్వాయర్‌లకు 2020, డిసెంబర్ నెలలో శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు వేశారని, ఆ తరువాత ముట్టాల రిజర్వాయర్‌కూడా క్యాన్సిల్ చేశారని, ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా భూ సేకరణ చేయలేదన్నారు. కనీసం రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించలేదని, ఈ ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జనసంద్రం నడుమ పీర్ల భేటీ

- అంబరాన్నంటిన మొహరం సంభరాలు - జలదితో ముగిసిన వేడుకలు

బత్తలపల్లి చావిడివద్ద పూజలు నిర్వహిస్తోన్న వివిధ గ్రామాల పీర్లు

బత్తలపల్లి, జూలై 29 ప్రభాతవార్త

జిల్లాలోనే గూగూడు తరువాత రెండవ గూగూడుగా ప్రసిద్ధికెక్కిన బత్తలపల్లి, వెంకటగారిపల్లి సమీపంలో శనివారం వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ వివిధ గ్రామాల పీర్లు బేటీ అయ్యాయి. ఈ సంభరాలు జనాల మధిలో అంభరాన్నంటాయి. మొహరం వేడుకలలో చివరి రోజైన 10వ రోజు మండలకేంద్రంలో గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, రాఘవంపల్లి, ముష్టూరు గ్రామాల పీర్లు బత్తలపల్లి పీర్లతో బేటీ అయ్యాయి. అంతేకాక మండలంలోని పలు గ్రామాలలో నిలిపిన పీర్లకు ఆయా గ్రామాలలోనే వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో జరిగిన వేడుకలలో చిన్నా, పెద్ద, మహిళలనే తారతమ్యం లేకుండా పాల్గొని చిందులు వేయడంతో పాటు పీర్ల బేటీని అనందంతో తిలకించారు. గ్రామాల వారీగా పీర్లు బేటీ అయిన తరువాత బత్తలపల్లిలోని పీర్లమకాన్ వద్దకు వెళ్లి చదివింపులు చేశారు. బేటీ సమయంలో భక్తులు మొక్కుబడుల రూపంలో బెల్లం వుండలను పీర్ల పైకి విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. శనివారం తెల్లవారుజామునుండే ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగిన అనంతరం పీర్లను గ్రామ పురవీధులలో ఊరేగించారు. కూడలిలో బేటీని ప్రజలు సమీప మిద్దెలెక్కి తిలకించారు. యువకులు, భక్తులు కేరింతలతో చిందులేశారు. విశేష సంఖ్యలో బేటీని తిలకించడానికి ప్రజలు రావడంతో కూడలి కిక్కిరిసిపోయింది. నాలుగు రోడ్ల కిరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా హిందువులు, ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. డప్పులు, తప్పెట్లు, ఈలలు, అరుపులతో కూడలి హోరెత్తి పోయింది. భేటీ సందర్భంగా కూడలిలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో బత్తలపల్లి, ధర్మవరం టూటౌన్ ఎస్‌ఐలు శ్రీహర్ష, శేషగిరిలు పదుల సంఖ్యలో పోలీసులు బందోభస్తు నిర్వహించారు. ఆయా గ్రామాల పెద్దలు జన సందోహాన్ని కట్టడి చేశారు. బేటీల అనంతరం బత్తలపల్లి చావిడి ముందరి అగ్నిగుండం దగ్గర జంతుబలులు గావించారు. సాయంకాలం పీర్లతో పాటు ప్రజలు అగ్నిగుండం ప్రవేశం చేశారు. అనంతరం పీర్లను విషాద వదనాలతో జలధికి తరలించారు. దీంతో 10రోజులుగా గ్రామాలలో నెలకొల్పిన పీర్ల ఉత్సవం ముగిసింది.అయితే శనివారం రోజున జంతుబలులు నిర్వహించకూడదనే ఉద్దేశ్యంతో గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, రాఘవంపల్లి, ముష్టూరు గ్రామాలలో జలధి కార్యక్రమాన్ని ఆదివారానికి వాయిదా వేసినట్లు ఆయా గ్రామాల పెద్దలు తెలిపారు. వెంకటగారిపల్లి సత్రం వద్ద వెంకటగారిపల్లి, లింగారెడ్డిపల్లి, మాల్యవంతం, అనంతసాగరం గ్రామాలకు చెందిన పీర్లు ఆదివారం బేటీ నిర్వహిస్తున్నట్లు గ్రామాల పెద్దలు తెలిపారు. సాయంత్రం జలధి కార్యక్రమం వుంటుందన్నారు.

నాలుగురోడ్లలో పీర్ల భేటీని తిలకిస్తున్న ప్రజలు

బత్తలపల్లి ఖాసీంస్వామి

02ATP27_02ATP27.qxd 29-07-2023 PM 10:48 Page 1

ఓటర్ల జాబితా పరిశీలనపై అప్రమత్తంగా వ్యవహరించండి

- దొంగ ఓట్లను గుర్తించి అధికారులు వాటిని తొలగించేలా కృషి చేయండి- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య - ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 29 ప్రభాత వార్త : ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ల జాబితా పరిశీలనపై అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య సూచించారు. జిల్లా కేంద్రం అనంతపురం లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శనివారం ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి పార్టీకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, మండల కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ గంపగుత్తగా దొంగ ఓట్లను, డబుల్ ఓట్లను చేర్పించిందని వాటిని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించేందుకు కృషి చేయాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన సందర్భంగా ఇదివరకు చేర్పించిన దొంగ ఓట్లను తొలగించకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు బీఎల్ఓలను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నారని దాన్ని అడ్డుకోవాలని అదేక్రమంలో కొత్త ఓటర్లను చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు ప్రజలతో మమేకం కావాలన్న ఆయన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచిని, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకూ వివరిస్తూ ఉండాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి అనుబంధంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతం అయిందని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ, కురుబ, వాల్మీకి కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, రామాంజినేయులు, ఉరవకొండ, విడపనకల్లు జెడ్పీటీసీలు పార్వతమ్మ, హనుమంతు, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు నరసింహులు, దేవా, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, బెలుగుప్ప ఎంపీపీ పెద్దన్న, వైసీపీ బీసీ, పంచాయతీరాజ్ విభాగాల జిల్లా అధ్యక్షులు వీరన్న, బసవరాజు, పెన్నహోబిళందేవస్థానం మాజీ ఛైర్మెన్ అశోక్‌కుమార్, నాయకులు శ్రీనివాసులు, కరణం భీమరెడ్డి, వెంకటరెడ్డి, రాచనగౌడ్, వశికేరి రమేష్, సోమశేఖర్‌రెడ్డి, దేవేంద్ర, హరీష్, ఆసీఫ్, సుంకన్న, మూలగిరిపల్లి ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆషాడ శుద్ధ ఏకాదశి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మోక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు 10వ వార్డు ప్రజల ఆందోళన

-10రోజులు గడిచిపోయిన కుళాయిలకు నీళ్లు వదల్లేదని ఆగ్రహం

ఆందోళన చేస్తున్న 10వ వార్డు ప్రజలు

ఉరవకొండ, జూలై 29 ప్రభాత వార్త : పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ముందు శనివారం పట్టణంలోని 10వ వార్డు రంగావీధి, తదితర కాలనీల ప్రజలు ఆందోళనకు దిగారు. వార్డులోని వివిధ వీధుల్లోని కుళాయిలకు 10 రోజులు గడిచిపోయినా నీరు వదల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు విడిచి రోజు వదలాల్సిన నీటిని ఇదివరకు వారానికి ఒక రోజు వదులుతూ వస్తున్నారని ఇప్పుడేమో ఏకంగా రెండు వారాలు కావస్తున్నా వదలడం లేదని మండిపడ్డారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టడంలేదని మాగోడు పట్టించకునేవారే లేకుండా పోయారని వాపోయారు. కాగా ప్రజలు ఆందోళన చేస్తున్న సమయంలో సెలవురోజు కావడంతో అధికారులు, సిబ్బంది లేకపోగా ఇంతలో అక్కడికి వచ్చిన కాంట్రాక్టు కార్మికుల ముందు వారు ఆవేదన వెలిబుచ్చారు. మోహర్రం పండుగ నేపథ్యంలో నీటి పంపింగ్ సరిగ్గా జరుగలేదని రెండు రోజుల్లో నీరు వదుతామని చెప్పుకొచ్చారు. దీంతో చేసేదేమీలేక ప్రజలు అక్కడి నుండి వెనుదిరగాల్సి వచ్చింది.

ఈ నెల 31న కౌన్సిల్ సమావేశం

- మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

ధర్మవరం,జూలై 29,ప్రభాతవార్త: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఈ నెల 31వ తేదిన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కాచర్ల లక్ష్మి,కమిషనర్ బండి శేషన్నలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పలు కౌన్సిల్ సమావేశాలలో పట్టణ అభివృద్ధి కోరకు ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ నెల 31న జరిగే కౌన్సిల్ సమావేశంలో 72 అంశాలపై చర్చించి కౌన్సిలర్ల ద్వారా అమోదం పొందడం జరుగుతుందన్నారు. ప్రస్తుదం వార్డులలో గల సమస్యలను గూర్చి చర్చించటం జరుగుతుందన్నారు.కావున వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు,మున్సిపల్ అధికారులు,సకాలంలో హజరై సమావేశంను విజయవంతం చేయాలని వారు కొరారు.

ఘనంగ మొహరం వేడుకలు

పీర్ల ఊరేగింపు దృశ్యం

అమరాపురం,జూలై 29,ప్రభాత వార్త: మండల కేంద్రంలో పాత మషీదు సమీపంలో పీర్ల చావడి వద్ద ఘనంగ మోహరం వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మోహరం వేడుకల సందర్భంగా పీర్ల దేవతలకు ప్రత్యేక పూజలు అనంతరం ఏర్పాటు చేసిన అగ్నిగుండం నందు ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు అగ్నిదుండంలో ప్రవేసించి మొక్కులను తీర్చుకున్నారు.అదేవిదంగా పీర్ల దేవతలను ఊరేగింపు నిర వ్హించారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం వేడుకలు

- తెల్లవారుజామున అగ్నిగుండాల ప్రవేశం చేసిన పీర్లు
- నేటి నుండి మొదలవనున్న చిన్నపీర్ల పండుగ

జలధికు తరలుతున్న పెద్ద లాలుస్వామి పీర్లు

ఉరవకొండ, జూలై 29 ప్రభాత వార్త : త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మోహర్రం పండుగ వేడుకలు శనివారం ఉరవకొండ మండలంలో అత్యంత వైభవంగా ముగిశాయి. శుక్రవారం రాత్రి పెద్ద సరిగెత్తు సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీర్ల చావిళ్లు భక్తులతో కిటకిటలాడాయి. పీర్లకు గొడుగులు, వస్త్రాలు, ఇతరత్రా బంగారు, వెండి ఆభరణాలు అందించడంతోపాటు చక్కెర, బెల్లం తులాభారాలతో భక్తులు మోక్కులు తీర్చుకున్నారు. రాత్రే పీర్ల చావిళ్ల ముందు అగ్నిగుండాలు వెలగించగా శనివారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండాల ప్రవేశం చేశాయి. పట్టణంలో కొలువుదీర్చిన పీర్లను సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి దప్పుచాయిద్యాల నడుమ ఊరేగింపుగా స్థానిక జైనబ్బీ దర్గావద్ద కలయిక, పరస్పర ఆలింగనాల అనంతరం జలధికి కార్యక్రమం నిర్వహించారు. బావులు, చేతి పంపుల వద్ద పీర్లను శుభ్రంచేసి ఆభరణాలు, వస్త్రాలను ప్రత్యేక పెట్టెల్లో భద్రపరిచి ప్రార్థనల అనంతరం చావిళ్లకు చేర్చారు. దీంతో 10 రోజులపాటు కొనసాగిన పెద్ద మోహర్రం వేడుకలు ముగియగా ఆదివారం రోజు నుండి చిన్న పీర్ల పండుగ ప్రారంభం కాకుంది. కాగా పీర్ల పండగ సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి నేతృత్వంలో సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పట్టణంతోపాటు సమస్యాత్మక గ్రామాల్లో సైతం పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా కొనసాగడం విశేషంగా చెప్పాలి.

అర్హులైన పేదలకు న్యాయం చేయండి

- ఇంటి పట్టాలు తక్షణం మంజూరు చేయాలి
- తెదేపా నాయకులు కురుబ కృష్ణమూర్తి


పేదలతో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

పెనుకొండ జూలై29 ప్రభాతవార్త : అర్హులైన పేదకుల న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కురుబ కృష్ణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని 668 సర్వేనెంబర్‌లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సిపి ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు మంజూరులో తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి పేదలను బజారున పడవేస్తున్నారని ధ్వజమెత్తారు. లక్షలాది ఇళ్లు నిర్మించామని ప్రగ్భాలు పలుకుతున్న జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. పట్టణంలో ప్రభుత్వ భూమిలో పేదులు వేసుకున్న గుడిసెలను తొలగించకుండా అందరికీఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలబడి వారికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు.

సచివాలయ ఉద్యోగి నయవంచన....

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

మృతి చెందిన అఖిలా

అఖిలా (ఫైల్‌ఫోటో)

సచివాల ఉద్యోగి గోవర్ధన్(ఫైల్‌ఫోటో)

పెనుకొండ జూలై29 ప్రభాతవార్త : ప్రేమపేరుతో సచివాలయ ఉద్యోగి ఓయువతి నయవంచన చేసి ఆత్మహత్యకు కారకుడైయిన సంఘటన పెనుకొండ మండలం మరవపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఈఘటనపై పెనుకొండ ఎస్ఐ రమేస్‌బాబు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రత్నమ్మ కుమార్తె అఖిలా(20) అదే గ్రామానికి చెందిన గోవర్ధన్‌లు మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరు బంధువులు కావడంతో ఇరు కుటుంబాలు పెళ్లి చేయడానికి సంప్రదింపులు జరిపారు. ఈనేపథ్యంలో గోవర్ధన్ తల్లిదండ్రులు వేరే అమ్మాయితో పెళ్లి చేయడానికి పెళ్లి చూపులకు వెళ్లారు. విషయం తెలుసుకున్న అఖిలా గోవర్ధన్‌ను ఫోనులో నిలదిసింది. నేను నిన్ను పెళ్లి చేసుకునే ప్రసక్తేలేదని, నీఇష్టం వచ్చింది చేసుకోపో అని గోవర్ధన్ ఘటుగా సమాదానం ఇచ్చారు. దీంతో తీవ్రమనస్తాపానికి గురైన అఖిలా శుక్రవారం సాయంత్రం ఇంటిలో పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడింది. ఇది గమనించిన బంధువులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్య కోసం అనంతపురంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అఖిలా మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఇచ్చి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

గరుడోత్సవ కార్యక్రమంలో పాల్గొనండి

- ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం,ఈఓ వెంకటేశులు

ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం

ధర్మవరం,జూలై 29,ప్రభాతవార్త: పట్టణంలోని బ్రహ్మణ వీదిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆగస్టు 1వ తేది మంగళవారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి సందర్భంగా గరుడోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం,ఈఓ వెంకటేశులు,వైస్ చైర్మన్ కుండా చౌడయ్య శనివారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే ధర్మవరం పట్టణంలో కూడా గత కొన్ని నెలలుగా ఈ గరుడోత్సవ కార్యక్రమాన్ని పౌర్ణమి రోజున నిర్వహించడం జరుగుతోందన్నారు.అనంతరం అర్చకులచే దాతలకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తూ,స్వామి సమక్షంలో సత్కరించబడునని తెలిపారు.కావున భక్తాదుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

నేడు లోచర్లలో మహాశక్తి ప్రచార రథం కార్యక్రమం- ఎంపీపీ నరహరి

రొద్దం,జూలై 29,ప్రభాతవార్త: పెనుకొండ నియోజకవర్గం,రొద్దం మండలం,లోచర్ల గ్రామంలో నేడు (30-07-23,ఆదివారం) మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహిళా సాధికారత కోసం మహాశక్తి ప్రచార రథం సత్యసాయి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే,పెనుకోండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె పార్థసారథి ఆదేశాల మేరకు ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ నరహరి తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అనుబవధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ మహిళా మణులు,టీడీపీ కుటుంబ సభ్యులు మరియు సోషియల్ మీడియా సోదరులు తప్పక పాల్గొని విజవంతం చేయాలని ఎంపీపీ ఎంనరహరి కోరారు.

ఘనంగా మొహరం వేడుకలు

పీర్లు జలదికి వెళుతున్న దృశ్యం

గుత్తి, జూలై 29 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రాచుర్యం పొందిన పగ్గాల పీరు. భారీ ఇమాం, బొడ్డుపీరు, తదితర పీర్లను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పీర్లను ప్రదర్శనగా తీసుకెళ్లి శివారు ప్రాంతంలోని బావిలో జలది కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో జరిగిన సంఘటలను దృష్టిలో వుంచుకుని సిఐలు వెంకటరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు భద్రతను ఏర్పాటు చేశారు.

పీర్లను దర్శించుకున్న వైకాపా నేతలు

గుత్తి, జూలై 29 ప్రభాతవార్త

పీర్లను ఎమ్మెల్యే అల్లుడు, తదితరులు దర్శిస్తున్న దృశ్యం

వెంకటరం పండుగను పురస్కరించుకుని గుత్తిలో జిల్లా వైకాపా నేతలు శనివారం స్థానిక భారీ ఇమాం పీర్ల చావిడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అల్లుడు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథరెడ్డి, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, తదితరులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. కులమతాలకు అతీతంగా జరుగుతున్న మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మీడియా సెల్ కన్వీనర్ వరదరాజులు, కౌన్సిలర్లు ఫారుక్, రమణ, నరేష్, జిల్లా నాయకులు గురుప్రసాద్, వెల్డింగ్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్ - నగదు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న నగదు చూపుతున్న ఎస్ఐ, సిబ్బంది

అగళి, జూలై 29 ప్రభాతవార్త

అగళి, రొళ్ల మండల సరిహద్దు పొలాల్లో ఎస్ఐ లావణ్యకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేయగా 35,040 రూపాయలను స్వాధీనం చేసుకుని జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుళ్లు శివన్న, నరసింహమూర్తి, వీరన్న పాల్గొన్నారు. కొండల్లో జూదమాడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని ఎస్ఐ హెచ్చరించారు. కర్ణాటక అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, కేబుల్ చోరీలు వంటివి ఉపేక్షించేదిలేదన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్ఐ తెలిపారు.

మాదిగ మహాశక్తి మండల అధ్యక్షునిగా యం.ధనుంజయ, కార్యదర్శిగా సాకే సురేంద్ర ఎన్నిక

మాదిగ మహాశక్తి మండల అధ్యక్షునిగా నియమితులైన ధనుంజయతో వివిధ సంఘాల నాయకులు

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త : మాదిగ మహాశక్తి ఉరవకొండ మండల అధ్యక్షునిగా యం.ధనుంజయ, కార్యదర్శిగా సాకే సురేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో శనివారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కె.పి.నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కె.పి.నారాయణస్వామి మాట్లాడుతూ మాదిగల సమస్యలను తెలుసుకొని వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌పీఎస్ వ్యవస్థాపకులు జయరాములు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుడిసె రవీందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, జీవీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పురుషోత్తం, ఎంఆర్‌సీఎస్ నాయకులు యం.పృథ్వీరాజ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మల్లికార్జున, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక అధ్యక్షులు రాజశేఖర్, డివిజినల్ అధ్యక్షులు రాము ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పెన్నయ్య, కార్యదర్శి రామాంజినేయులు, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

వంకలు, వాగులు పారే భూముల్లో పట్టాలిచ్చి ప్రభుత్వం పేదలను మోసం చేసింది

- జగనన్న కాలనీలో సందర్శనలో జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్

పేదలకు ఇంటి స్థలాలిచ్చిన భూమిని సందరించి పార్టీ జండాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జనసేన నాయకులు

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త : వాగులు, వంకలు పారే నల్లరేగడి భూముల్లో ఇంటి పట్టాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం పేదలను మోసం చేసిందని జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్ వాపోయారు. శనివారం జనసేన పార్టీ నాయకులు పట్టణంలోని రాయంపల్లి రోడ్డులోని జగనన్న కాలనీను సందర్శించి అక్కడి ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ ఇళ్లు కట్టుకోవడానికి ఉపయోగపడని వర్షం వస్తే అడుగుతీసి అడుగు వేయలేని భూముల్లో ఇంటి పట్టాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వం నేడు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటోందన్నారు. అనుగాని చోట ఇళ్లు కట్టుకోవడానికి లబ్దిదారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఇదివరకే పలువురు లబ్దిదారులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని వేసుకున్న పునాదులు నేడు శిధిలమవుతున్నాయని వాపోయారు. పట్టాలిచ్చిన ప్రదేశాల్లో ఇప్పటివరకు రోడ్లు కూడా వేయలేదని, విద్యుత్ సదుపాయం ఊసే లేదన్నారు. జగన్ ప్రభుత్వం 6 లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెప్పి ఎవరికోసం ఖర్చు పెట్టిందో చెప్పాలన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి కొనగోలు చేసి పట్టాలిచ్చిన చాబాల, హోతూరు రోడ్లలోని లేఅవుట్లలో మచ్చుకు ఒక్క ఇళ్లు కూడా నిర్మాణం పూర్తి కాలేదని కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయిందన్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో పేదల ఇళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఇంటి నిర్మాణాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు మణికుమార్, చందు, రూపేష్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలోనే ఓటర్ల జాబితా పరిశీలన జరగాలి

- టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ డిమాండ్

విలేఖరులతో మాట్లాడుతున్న నూతేటి వెంకటేష్

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త : రాజకీయ పార్టీలు నియమించుకున్న బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలోనే ఓటర్ల జాబితాను పరిశీలన కొనసాగేలా బీఎల్ఓలకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. వజ్రకరూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలోని చనిపోయిన ఓటర్లు, పెళ్లైపోయిన, డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించడానికి చేపట్టినన ఓటర్ల జాబితా పరిశీలనలో అన్ని పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించడానికి అవకాశం కల్పించిందన్నారు. ఈక్రమంలోనే తెలుగుదేశం పార్టీ కూడా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని సంబంధిత అధికారులకు వారి జాబితాలను అందించడం జరిగిందన్నారు. దీంతో తహశీల్దార్ సర్క్యూలర్ జారీచేసి బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలోనే ఓటర్లజాబితా పరిశీలన జరుగాలని ఆదేశించారన్నారు. అయితే బూత్‌లెవెల్ అధికారులు రాజకీయపార్టీల బూత్‌లెవెల్ ఏజెంట్లను పట్టించుకోకుండా వాళ్లంతకువాళ్లు ఓటర్ల జాబితాను పరిశీలన సర్వే చేస్తున్నారని వాపోయారు. ఇలా చేయడం ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘించడమే అవుతుందని కాబట్టి అలాంటి బీఎల్ఓలపై జిల్లా కలెక్టర్, ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేయాల్సి వస్తుందన్నారు. బీఎల్ఓలు బూత్ లెవెల్ ఏజెంట్లను పరిగణిలోకి తీసుకొని ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని కోరారు. బీఎల్ఓల ధోరణికు తహశీల్దార్ కూడా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ప్యాపిలి నాగేంద్ర, దస్తగిరి, గురుమూర్తి, రవీంద్ర, భూపాల్, రమేష్, శీనా, ముత్తు, రామాంజినేయులు, ఇదాయతుల్లా, వన్నూరు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంటుకు వ్యతిరేకంగా తీర్మాణం చేయండి

- పంచాయతీ వార్డు సభ్యులకు వినతిపత్రాలు అందించిన స్థానికులు

వార్డు సభ్యులకు వినతిపత్రాలు అందిస్తున్న స్థానికులు

ఉరవకొండ, జూలై 29 ప్రభాతవార్త : జనావాసాల మధ్య ప్రజలకు ఇబ్బందికరంగా మారిన బార్ అండ్ రెస్టారెంటును తొలగించేలా పంచాయతీ సమావేశంలో తీర్మాణం చేయాలని కోరుతూ స్థానిక ప్రజలు పలువురు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శనివారం వినతిపత్రాలు అందజేశారు. పాతపేట ఏరియా సచివాలయం-4 పరిధిలోవున్న వార్డులు 6,7,8,9 కాలనీలకు చెందిన ప్రజల తరుపున బ్యాళ్ల ప్రసాద్, శేఖర్ శనివారం వార్డు సభ్యులకు వినతిపత్రాలు అందించి ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పంచాయతీ సమావేశంల

03ATP29_03ATP29.qxd 29-07-2023 PM 10:47 Page 1

తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు అధిక ప్రాధాన్యత

- ఉమ్మడి అనంతలో బలిజలకు ఒక ఎమ్మెల్యే,ఒక ఎంపి టీకెట్ కేటాయించాలి,
- టిడిపి పరిశోధన సమాచార కమిటీలో గాజుల ఆదెన్నకు చోటు హర్షనీయం,
- మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్,టిడిపి బలిజ నేతలు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి బలిజ నేతలు

అనంతపురం రూరల్,జూలై29ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,టిడిపి బలిజ నేతలు పామురాయి వెంకటేస్,పామురాయి రఘు,రంగనాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పరిశోధన సమాచార కమిటీలోకి గాజుల ఆదెన్నకు చోటు కల్పించిన సందర్భంగా శనివారం మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,టిడిపి బలిజ నేతలతో కలసి విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పరిశోధన సమాచార కమిటీలోకి గాజుల ఆదెన్నకు చోటు కల్పించడం ఎంతో హర్షించతగ విషయమని గాజుల ఆదెన్నకు చోటు కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు,ప్రధాన కార్యదర్శి నారా లోకేష్కు,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడుకు బలిజ కులస్థుల తరుపున కృతజ్ఞతాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న బలిజలకు అనేక పదవులు కల్పిస్తున్న ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.ఎన్టీఆర్ ఆనాడు రామకృష్ణకు టిడిపి తరుపున అనంత ఎమ్మెల్యే టీకెట్, అదే విధంగా రాయదుర్గంకు చెందిన బండిహులకుంటప్పకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే వారు ఇదందరు విజయం సాధించడం జరిగిందన్నారు. ఆ తరువాత నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుత అహుడ చైర్మన్ మహలక్ష్మి శ్రీనివాసులుకు రెండు సార్లు ఎమ్మెల్యే టీకెట్ ఇచ్చి ప్రోత్సహించడం జరిగిందన్నారు. టిడిపి హయంలో కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది బలిజలు ఆర్థికంగా ఎదుగుటకు అవకాశం కల్పించడంతో పాటు నాకు రూరల్ మండల జెడ్పిటిసిగా టీకెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా కాపు కార్పోరేషన్ డైరెక్టర్గాను, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులుగాను బలిజలకు అవకాశం కల్పించిన ఘనత టిడిపిదేన్నారు.రాష్ట్రంలోని బలిజలు టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని కావున వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలకు ఒక ఎమ్మెల్యే,ఒక ఎంపి టీకెట్ను కేటాయిస్తే జిల్లాలోని బలిజలంత ఎకమై వారిని గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది కేఎల్వి,ప్రసాద్,వీరన్న,రామాంజినేయులు,నాగరాజు, వెంకటేశ్వర్లు, నరేంద్ర,ప్రసాద్,రామకృష్ణ,తానాల నాగేంద్ర,రాము, శ్రీనివాసులు, సతీష్, అశోక్, కుశవ,హనుమంతరాయుడు,మంజు తదితరులు పాల్గొన్నారు.

బోడె రామచంద్ర యాదవ్‌ను కలిసిన జిట్టా రామ్మోహన్‌యాదవ్

బిసివైపి అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న జిట్టా రామ్మోహన్ యాదవ్.

అనంతపురం రూరల్,జూలై29ప్రభాతవార్త:

భారత్ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్‌ను యాదవ యువజన సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్ తన నివాసంలో పర్యాదపుర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భగా ఆయన రాష్ట్రంలో 175 నియోజకవర్గల పరిధీలోని మండల,గ్రామ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేస్తు పార్టీ మేనిఫెస్టో, విధివిదానాలను ,సిద్దంతాలను ప్రజలకు అర్థమయ్యేలా ఏ విధంగా తీసుకపోవాలో రామచంద్ర యాదవ్‌తో చర్చించడం జరిగిందని రామ్మోహన్ యాదవ్ తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీలు కొన్న వర్గాల రాజకీయ నాయకుల కింత నలుగూతూ రాజ్యాధికారానికి దూరం కావడం జరిగిందన్నారు. కావున బిసివైపి ఆ విధంగా కాకుండా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలను రాజ్యాధికారంలోకి తీసుకరావడమే కాకుండా వారు ఆర్థిక స్థితిగతుల నుంచి పైకి తీసుకవచ్చే విధంగా పార్టీని ముందు తీసుకవెళ్లాలని అధ్యక్షునితో చర్చించడం జరిగిందన్నారు.

బుల్లెట్ రఫి ఆయురారోగ్యాలతో జీవించాలి

-రూరల్ మండల టిడిపి నాయకులు.

బుల్లెట్ రఫి పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్,జూలై29ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బుల్లెట్ రఫి ఆయురారోగ్యాలతో నూరేళ్ళు జీవించాలని మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.శనివారం బుల్లెట్ రఫి జన్మదిన వేడుకలను మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ నివాసంలో నాయకులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బుల్లెట్ రఫి జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. బుల్లెట్ రఫి నూరేళ్ల ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగాను అదే విధంగా ఆయుఆరోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగమయ్య యాదవ్,భాష,పూజారప్ప, హరిష్‌రెడ్డి, ఆలీఫీరా,బిల్లా నాగరాజు,రాజా,షఫీ,మద్దినేని కృష్ణ,జెట్టీ భరత్, రమేష్, రామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

2న శ్రీఆలూరుకోన రంగనాథస్వామి ఆలయం హుండీ లెక్కింపు

తాడిపత్రిరూరల్, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి దేవస్థానం హుండీ లెక్కింపును ఆగస్టు 2వతేదీ బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ ఎంవి సుబ్రమణ్యం, ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డిలు తెలియచేశారు. హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు పంచ, కండువా ధరించి లెక్కింపులో పాల్గొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

కడప ఉక్కుకై కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 29,ప్రభాతవార్త

విభజ హామీల్లో భాగంగా కడపలో ఏర్పాటు చేస్తామన్న ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31వ తేదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు.స్థానికి గణేనాయక్ భవనంలో ధర్నాను జయప్రదం చేయాలన్న కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఒ.నల్లప్ప,బాలరంగయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.రాంభూపాల్ మాట్లాడుతూ కడల ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామన్న హామీని బిజేపి తుంగలోకి తొక్కిందన్నది పార్లమెంట్‌లో ఇటివల చేసిన ప్రకటనతో స్పష్టమైందని విమర్శించారు.సెయిల్ ద్వారా అధ్యాయనం చేస్తున్నమని ఇంతకాలం ప్రకటించిన కేంద్రం ఇప్పుడు చేతులెత్తేసిందన్నారు.ఉక్కు పరిశ్రమ ఇక్కడ అనువు కారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థకే సాధ్యం కానప్పుడు ప్రయివేట్ సంస్థ ఇక్కడ ఏరకంగా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ముందుకోచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఈ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నాలుగు సార్లు శంకుస్థాపనలు జరిగాయని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక సారి,చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఒక సారి,తాజాగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండు సార్లు శంకుస్థాపనలు చేశారని గుర్తు చేశారు.ఇది కేవలం శంకుస్థాపనలకే పరితమైదని ఎద్దేవా చేశారు.ఇంత జరుగుతున్న అధికార వైసీపీ నోరు మెదపడం లేదని విమర్శించారు.పైగా ఆ పార్టీకి అవసరమైన మద్దతును అందిస్తూనే ఉందని తెలిపారు.రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వక పోయినా,ప్రత్యేక హోధా లేక పోయినా,విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేస్తూన్నా ఇలా అన్ని రకాలుగా రాష్ట్రానికి నష్టం చేకూరుస్తున్నా పల్లెత్తు మాట కేంద్రంలోని బిజెసిని అనకపోవడం శోచనీయం అన్నారు.రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీల పరిస్థితి ఇదే రకంగా ఉందని విమర్శించారు. కేంద్రంలో బిజేపి,రాష్ట్రంలోని వైసీపీ,టీడీపీ,జనసేన పార్టీల వైఖరిని ప్రశ్నిస్తూ ఈ నెల 31వ తేదిన కడప ఉక్కు పరిశ్రమకై పోరాటాన్ని చేపట్టాలని సిపిఎం పిలుపునిస్తోందని చేప్పారు.కావున ఈ నెల 31న జరిగే ఈ నిరసనలో ప్రజలు పేత్త ఎత్తున పాల్గొని కేంద్రం వైఖరిని ఎండగట్టాలని కోరారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలతో మమేకం

- ఎస్ఐ సత్యనారాణ మరియు సిబ్బంది

రోడ్డుపై ప్రజలతో మమేకమై తిరుగుతున్న దృశ్యం

కూడేరు,జూలై 29,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ఎస్ఐ సత్యనారాయణ తమ సిబ్బందితో పర్యటించారు.ట్రాఫిక్ ఎక్కువుగా ఉన్న ప్రాంతాల్లో రోడ్డు యందు ట్రాఫిక్ నియంత్రణ కోసం వాహనదారులు,దుకానణాల యజమానులు సహకరించాలని తెలియజేశారు.ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి,వన్ వే ఉన్నప్పుడు ఎదురుగా వాహనాలు రావడం చాలా ప్రమాదకరం దీనివలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పాడుతుంది. వాహనదారులు,వ్యాపార సంస్థల వారు అందరూ సహకరించినప్పుడే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం అవుతుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలు వాహనదారులు మెలగాలని ఆయన తెలియజేశారు.

మొహరం పండుగ వేడుకలు

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్ఐ

మొహరం వేడుకలలో బందోబస్తులో పాల్గొన్న పోలీసు సిబ్బంది

కూడేరు,జూలై 29,ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాలలో మొహరం పండుగను భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.పీర్ల దేవుళ్లకు చక్కర,బెల్లం,కొబ్బరి సమర్పించి భక్తులు మ్రొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం రాత్రి పానకాలను స్వామి వారికి సమర్పించి శనివారం జలదికి ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా కూడేరు ఎస్ఐ సత్యనారాయణ మండల వ్యాప్తంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు,ప్రస్తుతం మండలంలో శివరాంపేట, ఉదిరిపికొండ గ్రామాలలో మొహరం వేడుకలు శాంతియితంగా జరిగాయని ఆయన తెలిపారు.మొహరం పండుక సందర్భంగా మద్యం సేవించడం అల్లర్లు సృష్టిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామానాయుడు,పోలీసు సిబ్బంది ప్రసాద్, రాము,దీక్షత్‌రెడ్డి,నాగరాజు తదితర సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొహరం వేడుకలకు హాజరైన వర్ల శంకర్

వేడుకల్లో పాల్గొన్న వర్ల శంకర్

అమడగూరు, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని పూలకుంటపల్లి గ్రామంలో శనివారం జరిగిన మొహరం వేడుకలకు అదే గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ కుటుంబసమేతంగా హాజరై గ్రామస్తులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి పూలకుంటపల్లిలో గ్రామస్తులు కలిసికట్టుగా మొహరం వేడుకలను అంగరంగవైభవంగా జరుపుకుంటూ వస్తున్నారన్నారు. వృత్తి రీత్యా రాష్ట్రంలో ఎక్కడ వున్నా మొహరం వేడుకలకు అందరూ హాజరై కుటుంబసభ్యులతో కలిసి మొహరం వేడుకలను జరుపుకుంటారన్నారు. గూగూడు బాబయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ గ్రామస్తులపై వుండాలని అందరూ సుఖసంతోషాలతో వుండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, సుకూర్, బషీర్, శేఖర్, మోజావరి చాను, గ్రామపెద్దలు వెంకటరమణారెడ్డి, శ్రీనివాస్, వేమనారాయణ, టోపీ వెంకటరమణ, సుబహాన్, అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏసిఏ అండర్-19 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

సెంచరీ సాధించిన వీరారెడ్డి

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 29,ప్రభాతవార్త

వైఎస్ఆర్ ఏసిఏ సిఏవైడి క్రికెట్ స్టేడియంలో జరిగిన ఏసిఏ అండర్-19 మల్టి డే ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురంకు చెందిన కేహెచ్ వీరిరెడ్డి సెంచరీ సాధించాడు.నార్త్ జోన్ వర్సస్ సౌత్ జోన్ మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి నార్త్ జోన్ బ్యాటింగ్ ఎంచుకుని 72 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 238 పరుగులు చేశారు.అనంతపురం ఫాస్ట్ బౌలర్ టి.ప్రదీప్ రెడ్డి 3 వికెట్లు తీశాడు.సౌత్ జోన్ 153 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 435 పరుగులు చేశారు.మ్యాచ్ డ్రాగా ముగిసింది.అనంతపురం విభానికి చెందిన కెహెచ్ వీరారెడ్డిని,ప్రదీప్‌ను అభినందించారు.

అనంతపురం సీనియర్ మహిళల జట్టు విజయం

మమత, హర్షియా

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 29,ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన సీనియర్ మహిళల క్రికెట్ టోర్నీలో అనంతపురం జట్టు నెల్లూరుపై విజయం సాధించింది.తొలుత టాస్ గెలచి నెల్లూరు బ్యాటింగ్ ఎంచుకుంది.50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేశారు.షేక్ సుహానా 45,సాయి లక్ష్మి 41 పరుగులు చేశారు.అనంతపురం బౌలర్లు పి.మనీషా,కె.మమత 2 వికెట్లు తీశారు.అనంతపురం 47 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేశారు.అనంతపురం జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.అల్ రౌండర్ మమత,హాఫ్ సెంచరీ సాధించిన అర్షియాకు అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న పీర్లు

యాడికి, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన, పిన్నేపల్లి, తూ ట్రాళ్లపల్లి, రామరాజుపల్లి, తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మహమ్మద్‌ప్రవక్త మనవడు అయిన మహమ్మద్‌హుస్సేన్ లోకకళ్యాణం, మానవాళి మనుగడ కొరకు సత్యం, ధర్మం, న్యాయం, పరమత సహనం, ఓరు ,్ప క్షమా తదితర వాటిని అలవర్చి తన జీవితాన్నే ప్రజలకు త్యాగం చేసిన సందర్భంగా మొహరం వేడుకలను ఆయన గుర్తుగా నేడు నిర్వహిస్తున్నట్లు మత పెద్దలు భక్తులకు తెలిపారు. మండలంలోని భక్తులు ఆయా పీర్ల చావిడిలను సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు. హిందూ ముస్లిం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి - రైతు సంఘం

నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

యాడికి, జూలై 29 ప్రభాతవార్త

మణిపూర్ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు నెలలుగా ప్రధాన జాతుల మధ్య వైషమ్యాలు పెరిగి దారుణ మారణకాండ కొనసాగుతోందని, ఈ అల్లర్లలో మహిళలపై దాడులు అత్యాచారాలు ఎక్కువయ్యాయన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోడి మౌనం వీడి పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాలన్నారు. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. తక్షణం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమలు చేయాలన్నారు. దేశమంతా నిరసలు చేస్తుంటే ప్రధానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రను చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి ఓబిరెడ్డి, శ్రీరాములు, రాముడు, రాఘవ, బాలన్న, శివన్న, జనార్ధన, రైతు సంఘం నాయకులు సుంకిరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

యల్లనూరు, జూలై 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. పాతపేటలోని దస్తగిరిస్వామి, అచ్చుకట్ల వీధిలోని అలిఅక్బర్‌స్వామి, పిల్లకాశీమ్ పీర్లను కోటవీధిలోని పీర్లను వివిధ రకాల పులహారాలతో అలంకరించి పాతపేటలో మెయిన్‌బజార్, కోటవీధిలో మేళతాళాలు, డిజె మధ్య ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి చక్కెర చదివింపులు చేసి పీర్లను దర్శించుకున్నారు. సాయంత్రం జలది కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఎక్కడ ఘర్షణలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

← పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

మొహరం వేడుకల్లో పాల్గొన్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పీర్లను దర్శించుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జూలై 29 ప్రభాతవార్త

మండలంలోని అక్కన్నపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన మొహరం వేడుకల్లో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పీర్లచావిడిని సందర్శించి పీర్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

కాపర్‌వైరు దొంగ అరెస్ట్

- 2009 నుండి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని పట్టుకున్న పోలీసులు

వెంకటరాముడు

ఓబుళదేవరచెరువు, జూలై 29, ప్రభాతవార్త

2009లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాఫర్ వైరును దొంగిలించిన కేసులో తప్పించుకు తిరగు తున్న సాత్పాటి వెంకటరమణ అనే ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. మండలం లోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి కాపర్‌వైరు కేసులో నలుగురు ముద్దాయిలపై నాలుగు కేసులు నమోదు చేసి జైలు పంపడం జరిగిందన్నారు. ఈ కేసులో జిల్లా కోర్టులో విచారణ జరిపిలు ముద్దాయిలకు ఏడు నెలలు కఠిన కారాగార శిక్ష విధంచడం జరిగిందన్నారు. వీరితో పాటు దొంగతనంలో పాలుపంచుకున్న మరో ఇద్దరు పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్నారన్నారు. సదరు ముద్దాయి వెంకటరమణ శనివారం ఎన్చీకుంటలో గ్రామంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో హెడ్‌కానిస్టేబుల్‌తో వెళ్లి ముద్దాయిని అరెస్ట్ చేసి జిల్లా జైలుకు పంపించామని ఎస్సై గోపి వెల్లడించారు. ఈ అరెస్టులో కీలకపాత్ర పోషించిన ఎస్సై గోపి, హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రాముడులను పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ ప్రత్యేకంగా అభినందించారు.

మోహరం సందర్భంగా పీర్లు ఊరేగింపు

తనకల్లు, జూలై 29, ప్రభాతవార్త:

పీర్లను ఊరేగిస్తున్న అయూబ్ ఖాన్

మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో మొహరం పండుగ సందర్భంగా పీర్లు ఊరేగింపు ఘనంగా దస్తగిరి కుమారుడు అయుబ్ ఖాన్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ బాణాసంచా పేల్చుతూ డ్రమ్, డ్యాన్స్‌లు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. దేవునికి ప్రతి ఇంట భక్తి శ్రద్ధలతో చదివింపులు నిర్వహించారు. కుల,మత బేధాలు లేకుండా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌కు ప్రింటర్, జెరాక్స్ మిషన్ అందజేత

ప్రింటర్, జెరాక్స్ మిషన్‌ను అందచేస్తున్న దృశ్యం

యాడికి, జూలై 29 ప్రభాతవార్త

యాడికి పోలీసుస్టేషన్‌కు శనివారం పెద్దపేట గ్రామానికి చెందిన తోరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన రాజారెడ్డి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డికి ప్రింటర్, జెరాక్స్ మిషన్‌ను అందచేశారు. ఈ సందర్భంగ ఎస్ఐ, పోలీసు సిబ్బంది రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రాజారెడ్డి స్నేహితులు గుండా నారాయణస్వామి, విశ్వనాథ్, కృష్ణమూర్తిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 2, 3వ తేదీల్లో బళ్లారి రాఘవ 143వ జయంతి ప్రశస్తిల ప్రదానం

బళ్లారి రాఘవ ప్రశస్తికి ఎంపికైన ఆంధ్ర, కర్ణాటక కళారంగ ప్రముఖులు ఇళకల్ ఉమారాణి, విజయవాడ క్రిష్ణ, పీఎం నటరాజ్, గుంతకల్ చక్రవరం బాలరాజు, కె.ఓంకారమ్మ, లాల్‌రెడ్డి, బాలరాజులు

బళ్లారి, జూలై29, ప్రభాతవార్త

తెలుగునాటక కళారంగ పితామహుడు బళ్లారి రాఘవ 143వ జయంతి సందర్భంగా ఆగస్టు 2, 3వ తేదీల్లో స్థానిక రాఘవ కళామందిరంలో రాఘవ ప్రశస్తిల ప్రదానం, నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు రాఘవ మెమోరియల్ అసోసియేషన్ తెలిపింది. ఆగస్టు 2న సాయంత్రం 5 గంటలకు స్థానిక రాయల సర్కిల్‌లో గల బళ్లారి రాఘవ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఆచరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 6;30 గంటలకు ప్రశస్తి ప్రదానంతో పాటు నాటకాల ప్రదర్శన జరుగుతుందని అసోసియేషన్ కార్యవర్గం ప్రముఖులు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కె.చెన్నప్ప అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా ఎంఎల్‌సీ వై.ఎం.సతీష్, ఎమ్మెల్యే పి.సురేష్‌శెట్టి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఇళకల్‌కు చెందిన రంగస్థల కళాకారిణి ఉమారాణిచే తలేదండ నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. ఆగస్టు 3వ తేదీన సాయంత్రం 6;30 గంటలకు అసోసియేషన్ అధ్యక్షుడు కె.కోటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ త్రివేణి ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. విజయవాడ రంగస్థల కళాకారుడు పి.వి.ఎన్.క్రిష్ణకు బళ్లారి రాఘవ రాష్ట్ర ప్రశస్తిని ఇచ్చి సత్కరిస్తారని, గుంతకల్‌కు చెందిన చక్రవరం బాలరాజు, బళ్లారికి చెందిన లాల్‌రెడ్డిలకు జిల్లా అవార్డులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సుబ్బరాజు నాట్యకళాపరిషత్ తిరుపతి బృందంచే శ్రీకృష్ణ దేవరాయ పౌరాణిక తెలుగు పద్యనాటక ప్రదర్శన జరుగుతుందని వివరించారు. రాఘవ మెమోరియల్ అసోసియేషన్ బళ్లారిలో స్థాపన జరిగి 75 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర అవార్డుకు రూ.15 వేలు నగదు, బళ్లారి రాఘవ ముఖచిత్రం గల వెండి పతకం, జ్ఞాపిక అందజేస్తారు. జిల్లా అవ

40 యేళ్ళ గ్రామ సమస్యకు పరిష్కారం

ఇళ్ళపై ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్‌లు తొలగించాలని ఆదేశిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి, జులై 29, ప్రభాతవార్త

పుట్టపర్తి పట్టణ పరిధిలోని ఎనుములపల్లి గ్రామంలో హైటెన్షన్ లైన్లు, కరెంటు స్థంభాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కృషితో పరిష్కారం లభించినట్లు అయ్యింది. వివరాల ప్రకారం గత 40 యేళ్ళ క్రింత ఎనుములపల్లి ఎస్‌సి కాలనీ నుండి బిసి కాలనీ, పాత ఊరు వరకు ఏర్పాటు చేసిన హైటెన్షన్ లైన్లు, కరెంటు స్థంభాలు ఉన్న ప్రాంతంలో గత ప్రభుత్వాలు ఇంటి స్థలాలు మంజూరు చేశాయి. అయితే అప్పట్లో ప్రజలు మిద్దెలు కట్టుకున్నారే కానీ వాటికి మెట్లు వేసుకోలేదు. ప్రస్తుతం జనాభా పెరగడంతో ప్రతి ఇంటిలో సంతతి పెరిగిన కారణంగా మెట్లు ఏర్పాటు చేసి మొదటి అంతస్తూ నిర్మాణాలు ప్రారంభించారు. అయితే ఈ హైటెన్షన్ లైన్ల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురౌతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎప్పుడు ఏ విద్యుత్ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతూ వచ్చారు. గత యేడాది క్రింత ఎమ్మెల్యేకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఆయన విద్యుత్ ఉన్నతాధికారులకు వారి విన్నపాన్ని సిఫార్సు చేసి త్వరగా పరిష్కరించాలని కొరినప్పటికీ ఎమ్మెల్యే ఆదేశాల బేఖాతరయ్యాయి. కాగా, గడపగడపకు మన ప్రభుత్వంలో పలువురు ఎమ్మెల్యేకు స్వయంగా సమస్యను వివరించి తమ కుమారునికి పెళ్ళి చెద్దామంటే పిల్లను ఇవ్వడానికి కూడా భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అంటూ మండిపడ్డారు. దీంతో విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన 20 కరెంటు స్థంభాల వరకు ఏర్పాటు చేసి గ్రామం వెలుపల నుండి రహదారి గుండా హైటెన్షన్ విద్యుత్ లైన్ అమర్చే పనులు ప్రారంభించారు. అదే విధంగా ఎమ్మెల్యే ఎనుములపల్లి 11,12,13,14 వార్డులలో గ్రామ సచివాలయ వాలంటీర్లు ఉద్యోగులను సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల సేవలు అందిస్తుండడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎటువంటి ఆటంకం లేకుండా సవ్యంగా జరిగేందుకు కృషి చేసిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తున్న ఎమ్మెల్యే. ఎమ్మెల్యేను పూల వర్షంతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రొద్దం,జూలై 29,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారానాగేపల్లి పంచాయతీ కనుమర మరియు నాగిరెడ్డిపల్లి గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లులతో కలసి ప్రతి గడప గడపకు వేళ్లి జగనన్న ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి మరియు వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యేతో గ్రామ ప్రజలు జగనన్న ప్రభుత్వంలో మేము లబ్ధిపోందుతున్నామని వ్యక్తం చేశారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల వ్యక్తిగత సమస్యలను తెలుసుకోని వాటిని అక్కడే అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడనే

- జగన్మోహనరెడ్డిని సిఎంగా వైవీఆర్‌ను ఎమ్మెల్యేగా చేయటమే నా లక్ష్యం
- నా ఎదుగుదల చూసి ఓర్వలేకనే కొందరు నాపై బురద జల్లుతున్నారు
- 'ప్రభాతవార్త'తో వైసీపీ నాయకులు జోజోడే కుమార్ వెల్లడి

వైసీపీ పట్టణ నాయకులు జోజోడే కుమార్.

పామిడి, జులై 29 ప్రభాతవార్త

వైసీపీ ఆవిర్భావం నుండి నేనే పార్టీకి విధేయుడనేనని, పార్టీలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్న నాకు అధినేత జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా వైవీఆర్‌ను మరోసారి గుంతకల్లు ఎమ్మెల్యేగా చేయటమే లక్ష్యమని ఆపార్టీ పట్టణ నాయకులు జోజోడే కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు వైసీపీ పట్టణ నాయకులు జోజోడే కుమార్ శనివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈమద్య కాలంలో పార్టీలో నా ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని నేను జీవించి ఉన్నంత కాలం పార్టీగెలుపుకు అలుపెరుగని కృషి చేస్తూ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతానని తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి ప్రజాభ్యున్నతి సాధ్యమని ఈక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి గుంతకల్లు నియోజక అభివృద్ధికి కృషి చేస్తూ ప్రత్యేకించి పామిడి ప్రజల విజ్ఞప్తి మేరకు నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించి అభివృద్ధి పనులను వేగవంతం చేయిస్తున్నారని ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు నిదర్శనమని తెలియజేస్తూ త్వరలోనే పట్టణ రూపురేఖలను మార్చటానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారని అందులో మేమంతా బాగస్వాములవ్వటం గర్వించదగ్గ విషయం అన్నారు. నీలూరు గ్రామానికి చెందిని అప్పటి కాంగ్రేస్ నేత, మాజీ ఎంపీపీ నీలూరు సుబ్బారెడ్డి శ్రీసరస్వతీ విద్యామందిరంసమితి అధ్యక్షులుగా కొనసాగుతూ మృతిచెందగా ఆయన మరణానంతరం నన్ను ఆయనస్థానంలో అధ్యక్షులుగా ఎన్నిక చేశారని ఈక్రమంలో పాఠశాలఅభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నానని వివరించారు. ఇటీవల నాఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు నేనుఆర్‌ఎస్‌ఎస్ బిజేపిలో కొనసాగుతున్నానని తప్పుడు ఆరోపణలు చేస్తుండటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో అధినేత జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా వైవీఆర్‌ను మరోసారి గుంతకల్లు ఎమ్మెల్యేగా చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జోజోడే కుమార్ వెల్లడించారు.

పోలీస్ ఫైరింగ్ రేంజ్ కొరకు స్థలపరిశీలన

బుక్కపట్నం, జులై 29, ప్రభాతవార్త

పోలీస్ ఫైరింగ్ రేంజ్ కొరకు బుక్కపట్నం-ముదిగుబ్బ ప్రధాన రహదారిలో బుచ్చయ్యగారిపల్లి గ్రామం సమీపంలోని పోలీస్‌శాఖకు కేటాయించిన స్థలాన్ని శనివారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లాలో పోలీస్ శాఖకి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటులో భాగంగా బ్రిటిష్ కాలంలోనే పోలీస్ కార్యకలాపాల అవసర నిమిత్తం పోలీస్‌శాఖకు నాలుగు ఎకరాల 40 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగింది. సదరు స్థలాన్ని ఎస్‌పి ఎస్‌పితో పాటు ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎఆర్ అడ్మిన్ ఆర్‌ఐ టైటాస్, పుట్టపర్తిరూరల్ సిఐ రామయ్య, బుక్కపట్నం ఎస్‌ఐ నరసింహులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఫైరింగ్ రేంజ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పోలీస్ అధికారులు

మతసామరస్యానికి ప్రతీక మొహర్రం - ఎమ్మెల్యే

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, జులై 29, ప్రభాతవార్త

హిందూ, ముస్లింలు కలసి జరుపుకునే పవిత్రమైన పండుగ మొహర్రం మత సామరస్యానికి ప్రతీక అని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలోని కొడపగానిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మొహర్రం వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొమ్మదవ రోజు శనివారం పెద్ద సరిగెత్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కొలువుదీరిన బాబయ్య స్వామి, తదితర పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేళమ్మ, నరసింహారెడ్డి, కేశాపురం సింగిల్ విండో ప్రసిడెంట్ రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వరలక్ష్మి, శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండోఅధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ శా్యంసుందర్ రెడ్డి, చౌరెడ్డి, డీలర్ లక్ష్మినారాయణ, సురేందర్ రెడ్డి పరంధామ రెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ప్రత్యేకపూజల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దంపతులు

శ్రీ వెంకటేశ్వర స్వామి సుబ్రభాత సేవలో పాల్గొన్నా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దంపతులు, తోపుదుర్తి ఆత్మారామి రెడ్డి దంపతులు

అనంతపురం, జులై 29, ప్రభాతవార్త బ్యూరో:

కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సేవలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దంపతులుతరిస్తున్నారు. అనంతపురం నగరంలోని గుత్తిరోడ్డులో గల ఓ ఫంక్షన్ హాలు నందు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు వెంకటేశ్వర స్వామి వైభవం జరుగుతోంది. రెండో రోజు శనివారం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దంపతులు, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి ఆత్మారామి రెడ్డి దంపతులు సుబ్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బండి అంజలికి నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మికి సంఘం అధ్యక్షుడు బండి కిష్టప్ప

రాయదుర్గం,జూలై 29,ప్రభాతవార్త:

పట్టణంలో దివంగత ఎమ్మెల్యే బండి ఉలికుంటప్ప సోదరుడు మాజీ కౌన్సిలర్ బండి కృష్ణమూర్తి(చిన్న) సతీమణి అంజలి(51) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని అసుపత్రిలో చికిత్స పోందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వాల్మికి సేవా సమితి అధ్యక్షుడు బండి కిష్టప్ప, కార్యదర్శి ఎన్‌టి సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్నలు ఆమే భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాసం తెలిపారు. ఆయన వెంట వాల్మీకి సంక్షమ సేవాసమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సిద్ద లింగప్ప, రైస్ తిమ్మప్ప, న్యాయవాది సూర్య, జాన్సన్ తదితరుల ఉన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆధునిక విద్యా విధానం వల్ల విద్యార్థులకు ఎన్నో లాభాలు

- జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు

మోడి ప్రసంగాన్ని తిలకిస్తున్న విద్యార్థులు

లేపాక్షి, జూలై 29 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వల్ల నేటి ఆధునిక సమాజంలోని విద్యార్థులకు పలు లాభాలు కలుగుతున్నాయని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు పేర్కొన్నారు. నూతన విద్యా విధానం అమలై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా లేపాక్షి నవోదయ విద్యాలయాలు పలు కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు నూతన విద్య ఆవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ ఆధునిక విద్యా విధానం ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ఒకే రకమైన విద్యా విధానం అమలు అమలవుతుండడంతో అన్ని రాష్ట్రాల విద్యార్థులకు పలు లాభాలు కలుగుతాయన్నారు. ప్రస్తుతం విద్యార్థి ఏ రాష్ట్రంలో విద్యను అభ్యసించి జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందరికీ సమానంగా వర్తిస్తాయన్నారు. అనంతరం మోడి ప్రసంగాన్ని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

వర్షం వస్తే పల్లెల దుస్థితి

నాగలాపురంలో ఇళ్ళ మధ్య వర్షం నీరు

మల్లికేతి వద్ద రహదారి దుస్థితి

డి.హిరేహాళ్ జులై 29 ప్రభాతవార్త

మోస్తారు వర్ష కురిసినా, చిరుజల్లులు వచ్చినా గ్రామాల్లో ఇళ్ళ మధ్య ప్రజల నివాసాల ముందు వర్షంనీరు నిలువ ఉంటుంది. ఇక పెద్ద వర్షం కురిస్తే ఇక చెప్పేదేముంది బురద గుంటల్లా మారుతాయి. ఈ దయనాయ పరిస్థితి డి.హిరేహాళ్ మండలం నాగలాపురంలో చోటు చేసుకుంది. ఇది ఒక్క నాగలాపురం దృష్టితే కాదు మండలంలోని డి.హిరేహాళ్, మడనహళ్ళి, తిమ్మలాపురం, ఓబుళాపురం తదితర గ్రామాల్లో మురుగు నీటి నిలువుతో ప్రజలు నానాయాతన పడుతున్నారు. ఇక రహదారుల పరిస్థితి మరింత ఘోరంగా తయారయ్యాయి. మండల పరిధిలోని మల్లికేతి, హోసగుడ్డం, తిమ్మలాపురం, డి.హిరేహాళ్ ఎస్సీ కాలని సమీపంలో, పాతహడగలి నుండి కర్ణాటకా వెళ్ళే అంతర్రాష్ట్ర రహదారి, కూడ్లూరు, ఎం.హనుమాపురం తదితర గ్రామాలకు వెళ్ళే రహదారు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రహదార్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఎప్పుడు మోటారు సైకిళ్ళు, కార్లు లాంటి చిన్నవాహనాల్లో ప్రయాణం నరకయాతనని వీటి దుస్థితి వర్ణనాతీతమని వాహన చోదకులు, డ్రైవర్లు, ప్రయాణీకులు వాపోతున్నారు. ఈ రహదార్లపై ప్రయాణం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు మండలంలో శిథిలావస్థలో ఉన్న రహదార్లకు మరమ్మతులు కల్పించి సుఖ ప్రయాణీకులు విన్నవిస్తున్నారు. పల్లెల్లో రహదార్లపైన, జన నివాశాల మధ్య వర్షం నీరు నిలువు ఉండి బురదగుంటల్లా మారడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడి చికిత్స కోసం ఆసుపత్రల చుట్టూ ప్రదక్షిణచేస్తు వేలాది రూపాయలు వెచ్చిస్తుతనస్తున్నట్లు బాధితులు వ్యాపోతుంన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రజలు వ్యాధుల భారిన పడుకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ఆయా గ్రామాల రహదాంర్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

నాగలాపురం పాఠశాల ముఖ ద్వారం వద్ద దృశ్యం

మణిపూర్ ఆకృత్యాలను వెంటనే అరికట్టాలి

- అఖిలపక్షం నాయకుల డిమాండ్

నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నేతలు, మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 29 ప్రభాతవార్త : మణిపూర్ లో మహిళలపై జరుగు తున్న అమానుషాలు, ఆకృత్యాలను వెంటనే అరికట్టాలని కోరుతూ శనివారం అఖిలపక్షం పార్టీల నాయకుల ఆధ్వ ర్యంలో లేపాక్షి నంది విగ్రహం నుండి ఊరేగిం పుగా ర్యాలీ నిర్వహిం చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ప్రవీణ్‌కు మార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వంలో గిరిజన, ఆదివాసీలు, దళితులు, ముస్లిం, క్రిస్టియన్లు, బడుగు, బలహీన వర్గాల మీద దాడులు ఎక్కువయ్యాయన్నారు. మణిపూర్ 3 నెలలుగా కుకి, నాగ, వర్గాల అయిన క్రైస్తవులను ఊచకోత కోస్తున్నా ప్రధాని నరేంద్రమోడి మౌనం వహించడం దారుణమన్నారు. పార్లమెంట్‌లో మణిపూర్ దారుణాన్ని చర్చించడం కూడా చేతకాని ప్రధాని మోడి దేశాన్ని పాలించే హక్కు మోడికి లేదన్నారు. దేశంలో నల్ల చట్టాలు అమలు చేసి బిజెపి దేశాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడి, మణిపూర్ ముఖ్యమంత్రి బైరంసింగ్ ఇద్దరు రాజీనామా చేసి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్ యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామాంజినేయులు, సిపిఐ శివప్ప, ఎంఐఎం మున్నా, అఖిలపక్షం నాయకులు అమానుల్లా, జమిల్, మహబూబ్‌బాష, గంగాధర్, సద్దు, ఫయాజ్, అన్వర్‌సాబ్, సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, మంజు, లక్ష్మినారాయణ, సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

జలధికి ముస్తాబైన పీర్లస్వామి

బ్రహ్మసముద్రం జూలై 29 ప్రభాతవార్త, : మండల వ్యాప్తంగా కోనాపురం, యస్‌కొండాపురం, పిల్లలపల్లి, ముప్పలకుంటా, ఎరడికెర, వేపులపర్తి, బుడిమేపల్లి, రాయలప్పదొడ్డి, బ్రహ్మసముద్రం, గుండిగానిపల్లి, బొబ్బర్లపల్లి గ్రామాలలో ఘనంగా మోహరం వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లీం సోదరులు ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజులపాటు చిన్న సరగస్తు, పెద్ద సరగెస్తు అనంతరం ఉపవాసాలతో పీర్లకు ప్రతేక పూజల అనంతరం అగ్నిగుండం ప్రవేశానంతరం జలధికి పీర్లను తీసుకెళ్ళి మెహరాం పండుగను జరుపుకొంటారు

తొలి రోజు ఉత్సాహంగా మొహరం వేడుకలు

మొహరం వేడుకల దృశ్యం

కంబదూరు, జూలై 29,ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా ప్రజలు మొహరం వేడుకలను తొలిరోజు ఉత్సాహంగా జరుపుకున్నారు. కంబదూరు, గుద్దేళ్ల, నూతిమడుగు గ్రామాల్లో పీర్ల దేవుళ్లకు పానకాలు సమర్పించి వేలాది సంఖ్యలో భక్తులు మ్రొక్కులు తీర్చుకున్నారు. పీర్ల పండగ తొలి ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. అయితే రెండవ రోజు పీర్ల దేవుళ్లను ఎత్తుకొని అగ్నిగుండంలో నిప్పులు తొక్కడం ఇక్కడ అనవాయితీ ఎంతో భక్తి శ్రద్ధలతో అన్ని వర్గాల ప్రజలు పీర్ల పండుగను జరుపుకోవడం విశేషం.

ఇంజన్ మొరాయించి ఆగిపోయిన తిరుపతి ప్యాసింజర్ రైలు

రాయదుర్గం,జూలై 29,ప్రభాతవార్త:

ప్యాసింజర్ రైలు

కదిరిదేవరపల్లి నుంచి రాయదుర్గం అనంతపురం మీదుగా తిరుపతి వెళ్ళాల్సిన ప్యాసింజర్ రైలు(07589) ఇంజన్ మోరాయించడంతో కదిరిదేవరపల్లి సమీపంలో శనివారం మద్యాహ్నం అగిపోయింది. రాయదుర్గ రైల్వే స్టేషన్‌కు సాయంత్రం 3.50 గంటలకు చేరుకోవాల్సి ఉండగా రైలు అలస్యం కావడంతో ప్రయాణికుల ఆందోళన వ్యక్తం చేశారు. బళ్ళారి నుండి ఇంజన్ పంపి ఆ రైలు తీసుకొచ్చేందుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. 4 గంటలు అలస్యం కావచ్చని ఆధికారులు తెలుపడంతో ప్రయాణికులకు నిరీక్షణ మిగిలింది.

టింబక్టు కలెక్టివ్,ధరణి వ్యవసాయం మార్కెటింగ్ సొసైటీ 15వ వార్షిక మహాసభ

చెన్నేకొత్తపల్లి,జూలై 29,ప్రభాతవార్త:

టింబక్టు కలెక్టివ్ ఆధ్వక్యంలో ఏర్పడిన ధరణి వ్యవసాయ మార్కెటింగ్ సొసొటీ 15వ వార్షికోత్సవ మహా సభలు స్థానిక చెన్నేకొత్తపల్లి కార్యాలయ ఆవరణంలో శనివారం బి.అక్కులప్ప సొసైటీ అధ్యక్షులు, సిఈఓ గొంది మహేష్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ మహాసభలకు టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులైన మేరీ వట్టమట్టం, సికె గంగూలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రాధాన్యత అలాగే పంటలను ఎలా పెంచాలని ప్రోత్సహించారు. ఈసందర్భంగా 2022-23 వార్షిక కార్యక్రమాల నివేధికను సిఈఓ మహేష్ మరియు మేనేజర్ రమేష్ సభకు వినిపించారు. సోసొటీ ఆర్థిక లావాదేవిలను (అకౌంటేట్) ప్రణయ్ సభకు తెలియజేశారు. ఈ మహా సభలో ఆదర్శ రైతులను ఏంపిక చేసి సన్మాణం చేయడం జరిగింది. అలాగే ఆడిటర్ ఏంపిక, పాలకవర్గ చేర్పులు, మార్పులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ ప్రొగ్రామ్ మేనేజర్లు సుకన్య, శ్రీకాంత్, సిఈఓలు చిర ంజీవి, నరసింహ, రమీజా, ధరణి, సిబ్బంది, సేంద్రాయవ్యవసాయసభ్యులు పాల్గొన్నారు.

వార్షికొత్సవ మహాసభ దృశ్యం